# ప్రాచీన ఇనుపయుగ సమాజాలు

1. రాగి, తగరం ఉపయోగించిన కాలాన్ని ఏయుగంగా పిలిచేవారు?

జ. కాంస్యయుగం

2. అక్షరాల రూపకల్పన చేసినవారు?

జ. ఫెనిషియన్లు

3. భారతదేశంలో వర్ణవ్యవస్థ ఏర్పాటుకు మూలం?

జ. భూయజమాన్యపు హక్కులు, వృత్తివర్గాల విభజన

4. ఇనుమును మొట్టమొదటిగా విస్తృతంగా ఉపయోగించిన భారతీయులు?

జ. ఆర్యులు

5. ప్రాచీన భారతదేశంలో మార్కెట్ నగరాలుగా ప్రసిద్ధి చెందినవి?

జ. వైశాలి, సాకేత, కౌశాంబి, బెనారస్

6. ప్రాచీన భారతదేశంలో ప్రబల రాజ్యంగా గుర్తింపు పొందింది?

జ. మగధ

7. చైనాలో అతిపెద్ద నది?

జ. హొయాంగ్‌హొ

8. కాంస్యాన్ని ఉపయోగించిన చైనా నాగరికతను ఏమని పిలిచేవారు?

జ. షాంగ్ నాగరికత

9. ఎవరి ప్రబోధనలతో చైనాలోని సామంతరాజుల్లో ఐక్యతాభావం వెల్లివిరిసింది?

జ. శ్యాంగ్ షూ

10. ఏరాజ వంశస్తుల కాలంలో చైనాలో పటిష్ఠమైన సమైక్య రాజ్యమేర్పడింది?

జ. 'చింగ్' వంశస్తులు

11. చైనా మహా కుడ్యాన్ని(The great wall of Chaina) నిర్మించిన రాజు?

జ. షియోవాంగ్ టి

12. ఏ రాజుల కాలంలో చైనాకు భారతీయ, పాశ్చాత్య నాగరికతలకు మధ్య సంబంధాలు ఏర్పడ్డాయి?

జ. హంగ్ రాజులు

13. ప్రాచీన చైనీయుల ముఖ్య వృత్తి?

జ. వ్యవసాయం

14. సిల్క్ పరిశ్రమను బాగా అభివృద్ధి చేసినవారు?

జ. చైనీయులు

15. చైనీయులు ఏ రకమైన శిలల నుంచి శృతులు పలికించేవారు?

జ. జేడ్ శిలలు

16. కన్ఫ్యూషనిజమ్ అనే మతాన్ని బోధించిన వారు?

జ. కన్ఫ్యూషియస్

17. చైనాలో 'టావోయిజం'ను ప్రచారం చేసిన వారు?

జ. లావోట్జి

18. నిరాడంబర జీవితాన్ని బోధించే చైనా మతం?

జ. టావోయిజం

19. లావోట్జి ప్రవచించిన మత గ్రంథం?

జ. చో–నో–చీకింగ్

**20. గౌతమబుద్ధ, వర్ధమాన మహావీరలకు సమకాలీకుడైన చైనా మత గురువు?**

జ. కన్ఫ్యూషియస్

**21. కన్ఫ్యూషనిజాన్ని తెలిపే మతగ్రంథాలను ఏమంటారు?**

జ. పంచజింగ్

**22. సమాజాభివృద్ధిని ఆశించిన మతం?**

జ. కన్ఫ్యూషనిజమ్

**23. చైనాలో వ్యక్తి సముద్ధరణకు పాటుపడిన మత ప్రబోధకుడు?**

జ. లావోట్జి

**24. చైనాలో అభివృద్ధి చెందిన లిపి?**

జ. చిత్రలిపి

**25. లిపిని సంస్కరించి, అక్షరాల సంఖ్యను తగ్గించిన చైనా రాజులు?**

జ. చిన్ రాజులు

**26. ప్రపంచంలో మొదటిసారిగా కాగితాన్ని కనుగొన్నవారు?**

జ. చైనీయులు

**27. చైనీయులు కనిపెట్టినవి?**

జ. నీటిగడియారం, నక్షత్రాలు, నక్షత్రమానాలు, దశాంత పద్ధతి, దేశ పటం, భూకంపాలను తెలుసుకునే శాస్త్రం, అయస్కాంతపు ఆకర్షణ శక్తి

**28. ప్రభుత్వోద్యోగులను రాత పద్ధతి ద్వారా నియమించే పద్ధతిని ప్రవేశపెట్టిన వారు?**

జ. చైనీయులు

**29. చైనాలో ప్రభుత్వోద్యోగులను ఏమని పిలిచే వారు?**

జ. మండారిన్లు

30. అఖామినిడ్ వంశపు గొప్పరాజు?
జ. మొదటి డేరియస్

31. మొదటి డేరియస్ నిర్మించిన నూతన రాజధాని?
జ. పెర్సేపోలిస్

32. అలెగ్జాండర్ అఖామినిడ్ సామ్రాజ్యాన్ని ఏ రాజుకాలంలో వశపరచుకున్నాడు?
జ. మూడో డేరియస్

33. ప్రాచీన ఇరానియన్ల మతం?
జ. జొరాష్ట్రియన్

34. 'దేవుడొక్కడే' అనే మత సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టిన మత బోధకుడు?
జ. జొరాస్టర్

35. జొరాస్టర్ రూపొందించిన మత గ్రంథం?
జ. జెండా వెస్తా

36. మనదేశంలోని పార్శీలు ఏమతానికి చెందిన వారు?
జ. జొరాష్ట్రియన్

37. ఆసియాలోని భాష, లిపులపై అధిక ప్రభావం చూపిన భాష?
జ. అరామిక్ భాష

38. పర్షియన్ల దాడిని ఎదుర్కోడానికి గ్రీక్ నగర రాజులు ఏ నగరాధ్యక్షతన 'డెల్లాస్' కూటమిగా ఏర్పడ్డారు?
జ. ఏథెన్స్

39. ప్రపంచ ప్రఖ్యాత గ్రీకు విజేత అలెగ్జాండర్ తండ్రి?
జ. ఫిలిప్

40. అలెగ్జాండర్ మరణించిన ప్రాంతం?

జ. బాబిలోనియా

41. గ్రీకు నగర రాజుల మధ్య యుద్ధాలను ఏమని పిలిచేవారు?

జ. పెలెపోన్నెసియన్ యుద్ధాలు

42. గ్రీకు నాగరికతలోని సైనికరాజ్యం?

జ. స్పార్టా

43. గ్రీకు నగర రాజుల అంతర్యుద్ధాల వల్ల ఏ రాజ్యంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ పతనమైంది?

జ. ఏథెన్స్

44. గ్రీక్ దేవతల నివాస స్థలం?

జ. ఒలంపస్ శిఖరం

45. విజయాలకు, కళలకు అధిపతి అయిన గ్రీకు దేవత?

జ. ఎథ్మా

46. మన రామాయణ, మహా భారతాలతో పోల్చదగిన గ్రీక్ ఇతిహాసాలు?

జ. ఇలియడ్, ఒడెస్సీ

47. ప్రకృతి సౌందర్యాన్ని గానం చేసిన గ్రీక్ కవయిత్రి?

జ. సోఫో

48. క్రీడాకారులను ప్రశంసిస్తూ రచనలు చేసిన గ్రీక్ కవి?

జ. పిండార్

49. చరిత్ర పితామహుడు?

జ. హెరిడోటస్

50. 'మహా పురుషుల జీవితాలు' అనే గ్రంథాన్ని రచించిన గ్రీక్ రచయిత?

జ. ప్లుటార్క్

51. ప్రసిద్ధి చెందిన ప్లేటో గ్రంథం?

జ. రిపబ్లిక్

52. వైద్య శాస్త్ర పితామహుడు?

జ. వాస్పోక్రోటిస్

53. విశ్వానికి భూమి కేంద్రమని ప్రతిపాదించింది?

జ. టాలెమీ

54. ప్రఖ్యాతి చెందిన గ్రీక్ కళాకారులు?

జ. మైదాస్-ఫైదాస్, సెన్

55. ఇటలీలోని ముఖ్య నది?

జ. టైబర్

56. తూర్పు, పశ్చిమ నాగరికతల సమ్మేళనం?

జ. రోమన్ నాగరికత

57. రోమన్ల వర్ష దేవత?

జ. జుపిటర్

58. రోమన్లు దేనికి చిహ్నంగా 'మార్స్'ను పూజించే వారు?

జ. విజయానికి

59. రోమన్లు మన దేశంలోని ఏ వ్యాపార కేంద్రాలతో వాణిజ్యం చేసేవారు?

జ. అరికమేడు, మద్రాస్

SAKSHI

60. ప్రఖ్యాత రోమన్ వేదాంతి?

జ. సిసిరో

61. 'ఎనిమిడ్' అనే రోమన్ వేదాంత రచయిత?

జ. వర్జిల్

62. ప్రసిద్ధ రోమన్ చరిత్రకారుడు?

జ. టాసిటీన్

63. నిర్మాణాల్లో కాంక్రీట్‌ను మొదట ఉపయోగించిన వారు?

జ. రోమన్లు

64. హిబ్రూ ప్రజల మతం?

జ. జుడాయిజమ్

65. యూదుల పవిత్ర క్షేత్రం?

జ. జెరూసలెం

66. యూదుల పవిత్ర గ్రంథం?

జ. అపోక్రైఫా(**Old Testament**)

67. మేసయ్య ఇంకా అవతరించలేదని భావించేవారు?

జ. జ్యూయిష్‌లు

68. జీసస్ క్రీస్తు జన్మస్థలం?

జ. బెత్లేహాం

69. క్రీస్తును శిలువ వేసిన రోజు?

జ. గుడ్ ఫ్రైడే

SAKSHI

70. క్రైస్తవ మతాన్ని ప్రభుత్వ మతంగా రూపొందించిన వాడు?

జ. కానిస్టెంటైన్

71. ఏ ఇంగ్లండ్ రాజు కాలంలో బైబిల్‌ను ఇంగ్లిష్‌లోకి అనువదించారు?

జ. మొదటి జేమ్స్

72. ఆఫ్రికా నాగరికత, సంస్కృతులను మొదటిసారిగా ప్రపంచానికి తెలియజేసిన వారు?

జ. పోర్చుగీస్‌వారు

73. అమెరికాను కనుగొన్న అమెరిగో విస్పూచీ ఏదేశ యాత్రికుడు?

జ. ఇటలీ

74. ప్రాచీన అమెరికాలో ఉన్న ముఖ్య నాగరికతలు?

జ. మయా, అజెటెక్, ఇన్‌కాస్

75. ప్రాచీన దక్షిణ అమెరికాలోని ప్రముఖ నాగరికత?

జ. ఇన్‌కాస్

76. మెక్సికో ప్రభుత్వ చిహ్నం?

జ. అజెటెక్ దేవత

77. ప్రపంచానికి జొన్న, బంగాళాదుంప, టమోటా, గుమ్మడికాయ, అనాస, పొగాకులను అందించిన వారు?

జ. మెక్సికన్లు

78. క్రోడీకరించిన న్యాయ శాస్త్ర విధానాలను ప్రపంచానికి అందజేసిన వారు?

జ. రోమన్లు